ఎమ్మెల్యే చొరవతోనే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు

బోథ్, ఫిబ్రవరి 5 : ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్ చొరవతోనే నియోజకవర్గానికి రూ.15 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకుడు మజర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉండి కాంగ్రెస్ ప్రభుత్వంతో కొట్లాడి ఎస్సీ సబ్‌ప్లాన్ (సీఆర్ఆర్) జీవో నంబర్ 78లో భాగంగా రూ.10 కోట్లు, ఎస్టీ ఎస్‌డీఎఫ్ గ్రాంట్‌లో భాగంగా రూ.5 కోట్లు మంజూరు చేయించారని పేర్కొన్నారు. కొంత మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియా లో అసత్యప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే ప్రమేయం లేకుండా నియోజకవర్గంలో నిధులు మంజూరు కావనే విషయం కూడా ఆపార్టీ నాయకులకు తెలియకపోవడం శోచనీయమన్నారు. గతేడాది నిధుల మంజూరు విషయమై ప్రభుత్వానికి నివేదించారని ఎమ్మెల్యే సిఫారసుతోనే సూచించిన పనులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్

బోథ్, ఫిబ్రవరి 5 : ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని కౌఠ(బీ) గ్రామానికి చెందిన నోముల వెంకట్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను బుధవారం మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ పరామర్శించారు. వెంకట్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్‌లు శ్రీధర్ రెడ్డి, సురేందర్ యాదవ్, మహిపాల్, బొడ్డు శ్రీనివాస్, వెండి సోమేశ్వర్, చిన్నరెడ్డి, లింగారెడ్డి, బాపురెడ్డి, గంగామల్లు, ప్రభాకర్ రెడ్డి ఉన్నారు.

బీఎస్ఎన్ఎల్ టవర్‌ను ప్రారంభించాలి

బోథ్, ఫిబ్రవరి 5: ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని అజ్జర్- వజ్జర్ పరిధిలోని కేశవగూడ వద్ద నిర్మించిన బీఎస్ఎన్ఎల్ టవర్‌ను వెంటనే ప్రారంభించాలని టెలికమ్యూనికేషన్ డైరెక్టర్ రవీందర్ అధికారులను కోరారు. బుధవారం కేశవగూడ వద్ద నిర్మించిన టవర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులు దాదాపుగా పూర్తయినందును టవర్ ప్రారంభించి సిగ్నల్స్ అందేవిధంగా చూడాలన్నారు. ఇక్కడ సెల్ ఫోన్ సంకేతాలు లేకపోవడంతో ఐదు గూడెల ప్రజలు 15 కిలోమీటర్ల దూరంలోని సొనాలకు వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. టెలికాం శాఖాధికారులు స్పందించి వెంటనే ప్రారంభించాలని కోరారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎదులాపురం, ఫిబ్రవరి 5 : ప్రైవేట్ రంగంలో వచ్చే ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ అతీక్‌బేగం సూచించారు. బుధవారం ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్, ముథూట్ ఫైనాన్స్‌లో ఉద్యోగాల కోసం జాబ్‌మేళా నిర్వహించారు. నిరుద్యోగులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఆయా హెచ్ఆర్‌లు వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి విధులు, వేతనం, శిక్షణ వాటి గురించి తెలిపారు. కార్యక్రమంలో టీఎస్ కేసీ ప్రతినిధులు వినయ్, కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై ఫోక్సో కేసు

నర్సాపూర్ (జి), ఫిబ్రవరి 5 : నిర్మల్ జిల్లా నర్సాపూర్(జి)లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు మోహన్ రావు, మనోహర్ రెడ్డి ఓ అమ్మాయిపై అసభ్యకరంగా ప్రవర్తించారు. జిల్లా చైల్డ్ వెల్ఫేర్ శాఖ సూపర్‌వైజర్ ఫిర్యాదు మేరకు ఇద్దరు ఉపాధ్యాయులపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సాయికిరణ్ తెలిపారు.

రేణుకమాత ఆలయంలో చోరీ

సోన్, ఫిబ్రవరి 5: నిర్మల్ మండలం అక్కాపూర్ గ్రామ సమీపంలో గల రేణుక ఎల్లమ్మ మాత ఆలయంలో చోరీ జరిగింది. మంగళవారం అర్ధరాత్రి ఆలయం గేటుతో సహా అమ్మవారి ప్రధాన ద్వారం బద్దలు కొట్టి అమ్మవారి నగలు దోచుకపోయారు. అలాగే హుండీని పగులగొట్టి అందులో నగదును ఎత్తుకెళ్లారు. ఆలయ నిర్వాహకుల అభిప్రాయం ప్రకారం సుమారు రూ. 3లక్షలపైగా దొంగలు ఎత్తుకుపోయారు. దొంగలు వ్యూహాత్మకంగా ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు కూడా ధ్వంసం చేశారని తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

భైంసా: సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు

భైంసా, ఫిబ్రవరి 5 : నిర్మల్ జిల్లా భైంసాలోని బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో మాలలకు ఎస్సీ వర్గీకరణలో అన్యాయం చేశారంటూ బుధవారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు లెక్కలతో 2011లో నిర్వహించిన కుల గణనలో తమకు తక్కువగా చూపించి ఐదు శాతం రిజర్వేషన్లు కేటాయించగా మాలలు మాల ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు శంకర్‌చంద్రే, గౌతం పింగ్లే, ప్రసన్నజీత్ ఆగ్రే, దేవీదాస్ హస్దే, రాహుల్, మాణిక్, గంగాధర్ దగ్డే, లక్ష్మణ్, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను రాజ్యాంగబద్ధంగా చేపట్టాలి

ఉట్నూర్: సీఎం చిత్రపటాలను దహనం చేస్తున్న నాయకులు

బోథ్, ఫిబ్రవరి 5: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను రాజ్యాంగ బద్ధంగా అమలు చేయాలని మాల సంక్షేమ సంఘం మండల శాఖాధ్యక్షుడు ఎల్క రాజు డిమాండ్ చేశారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా బోథ్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో రాజ్యాంగం ప్రకారం బిల్లు పెట్టి వర్గీకరణ చేయాలన్నారు. వర్గీకరణ బిల్లు పత్రాలను దహనం చేశారు. కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి మునేశ్వర్ సోమన్న, ఉపాధ్యక్షుడు సందీప్, కోశాధికారి లక్ష్మణ్, బోథ్ కమిటీ అధ్యక్షుడు సురేందర్, ఉపాధ్యక్షుడు ఊశన్న, సొనాల గ్రామ కమిటీ కార్యదర్శి అమృత్ రావ్ పాటిల్, కన్గుట్ట గ్రామ కమిటీ అధ్యక్షుడు స్వామి, కుచులాపుర్ అధ్యక్షుడు భూమేశ్, పొచ్చెర గ్రామ కమిటీ సభ్యులు రమేశ్, సాగర్, స్వామి పాల్గొన్నారు.

వర్గీకరణకు అమోదం తెలపడం సరికాదు

ఉట్నూర్, ఫిబ్రవరి 5: ఎస్సీ వర్గీకరణను ఏబీసీలుగా విభజించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అమోదం తెలపడం సరికాదని మాజీ జడ్పీటీసీ జగ్జీవన్‌రావ్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లోని అంబేద్కర్ చౌక్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణతో మాల నేతకాని మహర్‌లకు అన్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కాటం రమేశ్, సింగారే భరత్, మహేందర్, జాడి వెంకటేశ్, ఆశన్న, ముకుంద్, కేశవ్ పాల్గొన్నారు.

మాజీమంత్రిని కలిసిన భూక్యా జాన్సన్‌నాయక్

మాజీమంత్రి రాథోడ్ సత్యవతికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న భూక్యా జాన్సన్‌నాయక్

ఖానాపూర్, ఫిబ్రవరి 5 : ఇటీవల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శాసన మండలిలో బీఆర్ఎస్ విప్‌గా మాజీమంత్రి రాథోడ్ సత్యవతిని నియమించగా బుధవారం హైదరాబాద్‌లో ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గిరిజన బిడ్డను శాసన మండలిలో విప్‌గా నియమించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

ఆర్జీయూకేటీలో పంప సాహిత్య పీఠం సదస్సు

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ గోవర్ధన్

బాసర, ఫిబ్రవరి 5 : బాసర ఆర్జీయూకేటీలో తెలుగు శాఖ, పంప సాహిత్య పీఠం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం పంప సాహిత్య పీఠం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ గోవర్ధన్ మాట్లాడుతూ పంప సాహిత్య పీఠం, తెలుగు భాష, సాహిత్యాన్ని ప్రోత్సహించడం మన బాధ్యత అని అన్నారు. నేరెళ్ల పుండరీకనాథ రచించిన వసుధర కవితా సంపుటిని ఆవిష్కరించారు. అనంతరం విశ్వవిద్యాలయంలో జరిగే ప్రతి కార్యక్రమాన్ని కవిత్వం, కథ, వ్యాసం ప్రక్రియలను రూపొందేందుకు మంత్లీ మ్యాగజిన్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఓఎస్‌డీ మురళీధర్మన్, అధికారులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

మాట్లాడుతున్న నాయకులు

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి 5 : దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని దివ్యాంగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ సట్టి సాయన్న అన్నారు. బుధవారం నిర్మల్‌లో దివ్యాంగుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు పునరావాస పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం జీవోను విడుదల చేస్తూ ఒక్కో జిల్లాకు 21 యూనిట్లు మాత్రమే కేటాయించిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధితో ప్రత్యేక బడ్జెట్ కేటాయించి జిల్లాకు 105 యూనిట్లు కేటాయించాలన్నారు. సమావేశంలో కార్యనిర్వాహక అధ్యక్షుడు ముత్యం, భగవాన్, భూమేశ్, భాస్కర్, మధు, చిన్నక్క, సత్యనారాయణ, సౌమ్య, శివకళ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న గ్రామస్తులు

ఇచ్చోడ, ఫిబ్రవరి 5: ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని జున్ని గ్రామానికి బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.కోటి 40 లక్షలు మంజూరు చేయించారు. బుధవారం గ్రామస్తులు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

డాక్టర్ వేణుగోపాలకృష్ణ 57వ సారి రక్తదానం

రక్తదానం చేస్తున్న డాక్టర్ వేణుగోపాలకృష్ణ

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 5 : ప్రముఖ వైద్యుడు వేణుగోపాలకృష్ణ సామాజిక సేవలో భాగంగా బుధవారం రక్తదానం చేశారు. ఓ ప్రైవేట్ దవాఖానలో గర్భిణికి అత్యవసర శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. ఆమెకు రక్తనమూనా ఏ నెగటివ్ కావడంతో డాక్టర్ వేణుగోపాలకృష్ణను సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి రక్తదానం చేశారు. ఇప్పటి వరకు 57వ సారి రక్తదానం చేశారు.

తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలి

వన్ టౌన్ ఎస్ఐ అశోక్‌కు ఫిర్యాదు చేస్తున్న సంఘం నాయకులు

ఎదులాపురం, ఫిబ్రవరి 5 : గత నెల 28వ తేదీన వరంగల్ జిల్లాలో నిర్వహించిన బీసీ ఉద్యోగుల సభలో రెడ్డి కులాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన తీన్మార్ మల్లన్న అలీయాస్ చింతపండు నవీన్‌పై చర్యలు తీసుకోవాలని రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయమై బుధవారం ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న తీవ్ర పదజాలంతో రెడ్డి కులాన్ని దూషించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఫిర్యాదు చేసిన వారిలో అధ్యక్షుడు నల్లా నారాయణ రెడ్డి, జనరల్ సెక్రటరీ గోపిడి రాంరెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి, రాజారెడ్డి ఉన్నారు.

పతకాలు సాధించిన క్రీడాకారులకు అభినందన

క్రీడాకారులను అభినందిస్తున్న నిర్మల్ ఎస్పీ జానకీ షర్మిల

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 5 : ఇటీవల కరీంనగర్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర 3వ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో బాసర జోన్-2 తరపున నిర్మల్ పోలీసులు రెండు పతకాలు సాధించారు. నిర్మల్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పీ కళ్యాణి కానిస్టేబుల్ ఆర్చరీ 30 మీటర్ల విభాగంలో బంగారు పతకం, ఏఆర్ ముఖ్య కార్యాలయంలో పని చేస్తున్న ముత్యం కానిస్టేబుల్ 100 మీటర్ల విభాగంలో కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకీషర్మిల వారిని అభినందించారు. కార్యక్రమంలో ఆర్ఐ రామ్‌నిరంజన్‌రావు, ఆర్ఎస్ఐ రవికుమార్, పోలీసు క్రీడాకారులు పాల్గొన్నారు.

జైనథ్ తహసీల్దార్‌గా ఆత్రం నారాయణ

జైనథ్, ఫిబ్రవరి 5 : ఆదిలాబాద్ జిల్లా జైనథ్ తహసీల్దార్‌గా ఆత్రం నారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కేంద్రంలోని డీసీఎస్ఓ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్‌గా పని చేసి బదిలీపై జైనథ్‌కు వచ్చారు. కాగా జైనథ్ ఇన్‌చార్జి తహసీల్దార్ పని చేసిన రాథోడ్ రాజేశ్వరి నూతనంగా ఏర్పడిన భోరజ్ మండల తహసీల్దార్‌గా బదిలీపై వెళ్లారు. ఇద్దరు అధికారులను రెవెన్యూ సిబ్బంది సన్మానించారు.

పశువుల పాకలు దగ్ధం

సారంగాపూర్, ఫిబ్రవరి 5: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని లింగాపూర్ గ్రామంలో తొడసం గంధారిబాయి, పాంద్రం పొలన్న, తులసీరాం, ఆత్రం కమలాకర్‌కు చెందిన పశువుల పాకలో కడ్డికట్టలు ఉండడంతో మంగళవారం రాత్రి ప్రమాదవశాత్తు నిప్పంటుకొని నాలుగు పశువుల పాకలు కాలిపోయాయి. ఈ అగ్ని ప్రమాదంలో తొడసం గంధారిబాయికి చెందిన రెండు ఎడ్లలో ఒక ఎద్దు పూర్తిగా కాలిపోయి సజీవదహనం కాగా మరో ఎద్దుకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే తులసిరాంకు చెందిన రెండు ఎద్దులు గాయాలతో బయపడ్డాయి. గ్రామ ప్రజలు స్పందించి మంటలు ఆర్పడంతో పెద్ద ప్రమాదం తప్పింది. మొత్తం ఆస్థినష్టం రూ. 2.50లక్షల వరకు జరిగినట్లు బాధితులు తెలిపారు. ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇప్పించాలని బాధితులు కోరుతున్నారు. బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్‌హాది, పశువైద్యాధికారి నందకుమార్, ఆర్ఐ వెంకటనర్సయ్య సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి జరిగిన నష్టం అంచనా వేశారు.

సఖీ కేంద్రం తనిఖీ

వివరాలు అడిగి తెలుసుకుంటున్న సివిల్ జడ్జి సౌజన్య

ఎదులాపురం, ఫిబ్రవరి 5: ఆదిలాబాద్‌లోని సఖీ కేంద్రాన్ని డీఎల్ఎస్ఏ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి సౌజన్య బుధవారం తనిఖీ చేశారు. సఖీ కేంద్రం ద్వారా బాధితులకు కల్పిస్తున్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి కేసు వివరాలపై ఆరా తీశారు. సఖీ కేంద్రం ద్వారా కల్పిస్తున్న సౌకర్యాలు, కేసుల వివరాలు నిర్వాహకురాలు సరస్వతి తెలిపారు. ఈ సందర్భంగా డీఎల్ఎస్ఏ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి సౌజన్య మాట్లాడుతూ సఖీ కేంద్రానికి వచ్చిన బాధితులకు అండగా ఉంటూ భరోసా కల్పించాలన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

తాంసి, ఫిబ్రవరి 5: వేసవి సమీపిస్తున్నమండలంలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో గడ్డం మోహన్‌రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ జిల్లా తాంసిలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆర్‌బ్యూఎస్, ఈజీఎస్, పంచాయితీ కార్యదర్శులతో బుధవారంసమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పనులు, గ్రామాల్లో ఇంటి పన్ను వసూళ్లపై చర్చించారు. కార్యక్రమంలో ఎంపీవో లింగయ్య, ఐకేపీ ఏపీవో విజయ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రశాంత్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న నాగోబా జాతర

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 5: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్‌లో జరుగుతున్న నాగోబా జాతరకు ఉమ్మడి జిల్లాతో పాటు ఆయా మండలాల నుంచి ప్రజలు తరలివచ్చారు. బుధవారం నాగోబాను దర్శించుకుని పూజలు చేశారు. ముత్నూర్ గురుకులం పాఠశాలకు చెందిన విద్యార్థినులు, ఉపాధ్యాయులు నాగోబా దర్శనానికి తరలిరావడంతో ఆలయంలో సందడి నెలకొంది. ఎస్ఐ సునీల్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు కొనసాగుతుంది. నాగోబా జాతరను పురస్కరించుకుని భక్తులు వేసిన కానుకల హుండీ లెక్కింపు గురువారం ఉదయం 10గంటలకు చేస్తున్నట్లు ఈవో రాజమౌళి, మెస్రం వంశీయుల పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావ్‌పటేల్ తెలిపారు.

ప్రభుత్వ భూములు కాపాడాలి

ఉట్నూర్, ఫిబ్రవరి 5: ప్రభుత్వ భూములు కబ్జాకు గురి కాకుండా కాపాడాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ప్రధాన కార్యదర్శి సెడ్మాకి రామారావు అన్నారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో తహసీల్దార్ ప్రవీణ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉట్నూర్ మండలంలోని లింగోజీతండా, శ్యాంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. శ్యాంపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఉన్న భూమిని కొందరు చదును చేసి విక్రయానికి ప్రయత్నిస్తున్నారన్నారు. అదే విధంగా సర్వే నంబర్ 79లో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని కోరారు. ఏజెన్సీలో కొందరు విచ్చలవిడిగా భూ విక్రయాలు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఆర్క ఓమేశ్, శంభు, ఆత్రం మారుతి, గంగారాం, కనక జైవంత్‌రావ్, శేఖర్, విజయ్, భీమన్న పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై అవగాహన సదస్సు

బాసర, ఫిబ్రవరి 5 : నిర్మల్ జిల్లా ముథోల్ నియోజకవర్గ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శివకుమార్ అధ్యక్షతన బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శివకుమార్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో ఏమైనా సవరణలు, అభ్యంతరాలు ఉంటే తెలపాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గంగారెడ్డి, ముథోల్ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ నజీమ్ అహ్మద్, సీనియర్ అసిస్టెంట్ ఖాజానజీముద్దీన్ పాల్గొన్నారు.

బడ్జెట్ ప్రతులు దహనం

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి 5: నిర్మల్‌లోని ఆర్డీవో కార్యాలయం ఎదుట వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. బడ్జెట్ ప్రతులు దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతు కూలీలకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వెంటనే నిలిపివేసి రైతుల బడ్జెట్ ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
ఆదిలాబాద్ శాఖ (00221)
GMR టవర్స్, సినిమా రోడ్, నేతాజీ చౌక్, ఆదిలాబాద్-504 001.

అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6(2)/8(6)

దిగువ వారికి: రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): 1) మెసర్స్ జిఎమ్ రావు కాటన్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు దాని మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ గాదెవార్ వినోద్ కుమార్ తండ్రి స్వర్గీయ మనోహర్, సర్వే నం.55 మరియు 56, రాంపూర్ రోడ్, ఆదిలాబాద్-504001. 2) శ్రీ గాదెవార్ వినోద్ కుమార్ (మేనేజింగ్ డైరెక్టర్) తండ్రి స్వర్గీయ మనోహర్ రావు, 4-2-164/14/2, రాజీ సభీజ కాలనీ, గాంధీ చౌక్ సమీపాన, ఆదిలాబాద్-504001. 3) శ్రీ గాదెవార్ అజయ్ కుమార్ (డైరెక్టర్) తండ్రి గాదెవార్ అశోక్ కుమార్, 4-2-257/1, వినాయక్ చౌక్, ఆదిలాబాద్-504001. 4) శ్రీ గాదెవార్ అశోక్ (డైరెక్టర్) తండ్రి మనోహర్ రావు, 4-2-653, వినాయక్ చౌక్, కాటన్ మార్కెట్, ఆదిలాబాద్-504001. 5) శ్రీమతి సరిత గాదెవార్ (హామీదారు) భర్త గాదెవార్ వినోద్ కుమార్, 4-2-164/14/2, రాజీ సభీజ కాలనీ, గాంధీ చౌక్ సమీపాన, ఆదిలాబాద్-504001. 6) శ్రీ జువాజి ప్రకాష్ రావు (హామీదారు) తండ్రి జువాలి విఠల్ రావు, 4-4-703, భుక్తాపూర్, ఆదిలాబాద్-504001. 7) శ్రీమతి అనిత గాదెవార్ (హామీదారు) భర్త గాదెవార్ అశోక్ కుమార్, 4-2-653, వినాయక్ చౌక్, కాటన్ మార్కెట్, ఆదిలాబాద్-504001.

సర్/మేడమ్,

విషయము: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంక్‌కు బకాయిపడిన మొత్తము రాబట్టుకొనుటకు 1) శ్రీ గాదెవార్ వినోద్ కుమార్ తండ్రి శ్రీ మనోహర్ రావు, 2) శ్రీ గాదెవార్ అశోక్ తండ్రి స్వర్గీయ మనోహర్, 3) శ్రీమతి గాదెవార్ సరిత భర్త గాదెవార్ వినోద్ కుమార్‌కు చెందిన ఆస్తి యొక్క విక్రయం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆదిలాబాద్ శాఖ, GMR టవర్స్, సినిమా రోడ్, నేతాజీ చౌక్, ఆదిలాబాద్-504 001 సెక్యూరిటీ క్రెడిటార్ ఇందులో నిర్దిష్టపరచిన సమయంలోగా బకాయిలు చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద **24-10-2024** తేదీగల డిమాండ్ నోటీసు (సదరు నోటీస్ 31-10-2024న పత్రికా ప్రచురణ ఇవ్వబడినది) జారీ చేశారు. నిర్దిష్ట కాల వ్యవధిలోగా సదరు నోటీసును పాటించుటలో మీరు విఫలమైనందున అధికృత అధికారి **06-01-2025**న సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6/ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు మీరు బకాయి మొత్తం చెల్లించలేదు. అందువల్ల ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ తెలిపిన ఆస్తి విక్రయించుట తప్పనిసరి అయినది. ఆస్తి రిజర్వు ధరతో సహా ఇ-వేలం తేదీ మరియు సమయం మరియు ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల అమ్మకం ప్రకటన ప్రమరణ తేదీలోగా బ్యాంక్ ద్వారా భరించబడిన తదనంతర వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా బకాయి మొత్తం మీరు చెల్లించినట్లయితే ఆస్తి అమ్మకం కొరకు ఏ విధమైన తదుపరి చర్య తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13 (8)లో తెలిపిన ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకోవచ్చును.

ఆస్తి షెడ్యూల్

విక్రయించవలసిన సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: ఆస్తి నెం.1: (యజమాని: శ్రీ గాదెవార్ వినోద్ కుమార్ తండ్రి స్వర్గీయ మనోహర్ మరియు శ్రీ గాదెవార్ అశోక్ కుమార్ తండ్రి స్వర్గీయ మనోహర్)

ఆద